ప్రజాశక్తి
శుక్రవారం 2 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మృతి చెందిన రామచంద్రారెడ్డి

మృతిచెందిన శివకోటేశ్వరరెడ్డి

మరణంలోనూ వీడని స్నేహం

- ఈతకెళ్లి ఇద్దరు ఆర్మీ ఉద్యోగులు మృతి
- బేస్తవారిపేట మండలం పూసలపాడులో ఘటన

ప్రజాశక్తి - బేస్తవారిపేట

మరణంలోనూ వారి స్నేహం వీడలేదు. ఇద్దరి అభిరుచులు ఒకటే కావడంతో దేశసేవ కోసం ఆర్మీలో చేరారు. ఇటీవల సెలవుపై ఇంటికి వచ్చారు. ఈత కోసమని కుంటలోకి దిగి పూడిక మట్టిలో కూరుకుపోయి మృతి చెందారు. ఈ ఘటన మండల పరిధిలోని పూసలపాడు గ్రామంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కర్నాటి రామచంద్రారెడ్డి(23), మార్తాల శివకోటేశ్వర రెడ్డి(23) ప్రాథమిక విద్యనుంచి బాల్యమిత్రులు. 10వ తరగతి పూరైన తర్వాత సైన్యంలో పనిచేయాలనే సంకల్పంతో ఆర్మీలో జవాన్లుగా చేరారు. ఇటీవల సెలవుపై ఇంటికి వచ్చారు. బుధ వారం సాయంత్రం స్నేహితులందరూ కలిసి సరదాగా ఈత కొట్టేందుకు గ్రామానికి పడమర వైపునున్న కుంటవద్దకు వెళ్లారు. ఈతకని వెళ్లి వారు రాత్రి పొద్దుపోయేవరకూ రాలేదు. ఈతకు వెళ్ళినవారు తిరిగి రాక పోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గుర య్యారు. గురువారం ఉదయాన్నే గ్రామ స్తులతో కలిసి కుంట వద్దకు వెళ్లారు. అప్పటికే కర్నాటి రామచంద్రారెడ్డి మృతదేహం నీటిపై తేలాడుతూ కనిపించింది. మార్తాల శివ కోటేశ్వరరెడ్డి మతదేహం కోసం కుంటలో గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు కుంట వద్ద వచ్చి గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చివరకూ గజ ఈతగాళ్ల సహాయంతో గాలిస్తుండగా ▶ 2లో

మార్కాపురంలో మట్టి మాఫియా

- భూగర్భ గనుల శాఖ కనుసన్నల్లో అక్రమ తవ్వకాలు
- రహదారులను వదలని వైనం

ప్రజాశక్తి-మార్కాపురం

కంచె చేను మేసిందన్న చందంగా గనులు మరియు భూగర్భ గనుల శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. భూగర్భంలో సంపదను కాపాడాల్సిన అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. భూగర్భ సంపదను సైతం స్వలాభం కోసం మలు చుకుంటున్నారు. అక్రమార్కులు మట్టిని కొల్లగొడుతున్నాఆవైపు కన్నెత్తి కూడా చూడలేదు. అందుకు మట్టి మాఫియా మతలబే కారణమనే ఆరోపణలు ఉన్నాయి.

మట్టిని తరలించడంతో గుంతగా మారిన రహదారి

మార్కాపురం ప్రాంతంలో అనధికారికంగా మట్టి అక్రమ తవ్వకాలు యధేశ్ఛగా కొన సాగుతున్నాయి. ఈ తతంగం అంతా భూగర్భ గనుల శాఖ కనుసన్నల్లో జరుగుతోందని తెలుస్తోంది. ఎక్కడ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయా అనే అన్వేషణలో ఆ శాఖ అధికారులు, సిబ్బంది తిరుగుతున్నారు. ముడుపులు ఇస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. మట్టిని యదేశ్ఛగా తరలించుకోవచ్చు. ప్రభుత్వానికి పైసా కూడా చెల్లించాల్సిన పనిలేదు. అనుమతి అసలే అక్కర్లేదు. ఆ శాఖ అధికారులు తోలకాన్ని బట్టి అడిగినంత ఇవ్వక పోతే కేసులు తప్పవు. ఎవరు చెప్పినా వదిలిపెట్టేది కూడా లేదు.ఆ శాఖ విధించిన టార్గెట్లలో ముడుపులు ఇవ్వకుండా దొంగ చాటుగా కొద్దిపాటి మట్టి తోలకం చేపట్టిన వారి యంత్రాలు సీజ్ చేయడం, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదుతో హడలెత్తిస్తున్నారు.

మార్కాపురం ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగుతోంది. రియల్టర్లు వేసే వెంచర్లకు మట్టి అవసరం. ఒక్కో వెంచరుకు వందలాది టిప్పర్ల మట్టి అవసరమవుతోంది. వ్యాపారులతో పాటు జెసిబి, ప్రొక్లెయిన్ యంత్రాల యజమానులు గనులు మరియు భూగర్భ శాఖ అధికారులతో టచ్‌లో ఉండాల్సిందే. ఆ విధంగా అనుకూలంగా ఉన్న వారు ఎక్కడ మంచి మట్టి ఉంటుందో అక్కడ భయం లేకుండా తవ్వకాలు మొదలు పెట్టి తోలుకునే అవకాశముంది. ఆ శాఖ అధికారుల అనధికార అనుమతి లేకుండా మాత్రం మట్టి తోలితే వారి భరతం పడుతున్నారు. మార్కాపురం ప్రాంతంలో వేసే వెంచర్ల కోసం, భవన నిర్మాణాల కోసం మట్టి, కొండ గలుగు తోలకాలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. ఎక్కువగా రాత్రివేళ ఈ తోలకాలు జరుగుతున్నాయి. రాత్రుల్లో మాత్రమే తోలుకోవాలని అధికారులు సైతం సలహాలు ఇస్తుంటారు. ఈ విధంగా ఇక్కడ తోలకాలను బట్టి రోజుకు ఆ శాఖ అధికారులు రూ. లక్షకు పైగా వెనుకేసుకుంటారనేది సమాచారం. ఈ విధంగా ఏడాదిలో పెద్ద మొత్తంలో ఆ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున అక్రమ సంపాదన కూడబెట్టుకుంటున్నారు. మండల పరిధిలోని గోగులదిన్నె ▶ 2లో

జిల్లాకు కొత్తగా 1.60 లక్షల కుళాయిలు

- జనవరిలో టెండర్ల ప్రక్రియ పూర్తి
- 2024 నాటికి ప్రతి ఇంటికీ కుళాయి

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు కార్యక్రమం కొనసాగు తోంది. జిల్లాకు కొత్తగా 1.60 లక్షల కుళాయిలు జలజీవన్‌మిషన్ పథకం కింద మంజూరయ్యాయి.మండలస్థాయిలోనే వీటికి అంచనాలు తయారు చేస్తున్నారు.డిసెంబరు, జనవరిలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు గ్రామీణనీటి సరఫరా విభాగం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. 2024 ఏప్రిల్ నెలాఖరుకు జిల్లాలోని అన్ని ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేసే కార్యక్ర మాన్ని పూర్తిచేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్‌ఆలీ తెలిపారు.ప్రస్తుతం 1,041 పనులు మంజూరు అయ్యాయి. వీటి అంచనా రూ.420.74కోట్లు.ఈ పనులు పూర్తయితే జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో నూరుశాతం ఇళ్లకు కుళాయిలు అందించే ప్రక్రియ కూడా పూర్తవుతుంది. తాగునీటి పథకాల ద్వారా ఈ కుళాయిలకు నీటిని సరఫరా చేస్తారు.ప్రస్తుతం

గ్రామీణ ప్రాంతాల్లో వీధుల్లోనూ, ట్యాంకుల వద్ద కుళాయిలు ఉన్నాయి. వీటి ద్వారానే జనం తాగునీటిని తెచ్చు కుంటున్నారు. అభివృద్ధి చెందిన పంచాయతీల్లో పైపులైన్లు వేసి ఇంటింటికీ కుళాయిలు ఇస్తున్నారు. అన్ని గ్రామాల్లో ఈ సౌకర్యాలు లేవు. తాగునీరు అందుబాటులో లేక కూడా కుళాయిల ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడ్డాయి. అయితే ప్రతి ఇంటికీ కుళాయిని ఇవ్వాలనే ఉద్దేశంతో జలజీవన్‌మిషన్ పథకాన్ని తెచ్చింది. దీని కింద విడుదల చేసే నిధులతో పనులు చేపడుతున్నారు. దశలవారీగా ఈ కార్యక్రమం నడుస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా వ్యాప్తంగా 4,98,290 గృహాలు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 2,49,973 ఇళ్లకు కుళాయిలు ఇచ్చారు.ఈఏడాడి అంటే 2022-23లో 88,257 కుళాయిలు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. ఇప్పటి వరకూ 50,245 ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేశారు. మిగతా 38,012 కుళాయిలను వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెటు ్టకున్నారు. వీటిని ఈ డిసెంబరులో 8వేలు, జనవరిలో 9 వేలు,ఫిబ్రవరిలో 10 వేలు, మార్చిలో 11,012 కుళాయిలు ఇవ్వాలని నిర్ణయించారు. వారానికి కూడా ఎన్ని ఇవ్వాలనేదీ లక్ష్యం నిర్ణయించు కున్నారు. కొత్తగా మంజూరు చేసిన 1.60 లక్షల కుళాయిలను 2023-24 ఆర్థిక సంవత్స రంలో చేపట్టి పూర్తిచేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్‌ఆలీ తెలిపారు. మండలాల వారీగా అంచనాలను తయారు చేస్తు న్నామన్నారు. జనవరిలో టెండర్ల ప్రకియ పూర్తవుతుందని తెలిపారు. అనంతరం కుళాయిలు బిగించే పనులు చేపడతామని తెలిపారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో కుళాయిల ప్రక్రియ నూరుశాతం పూర్తి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. కొత్తగా మంజూరైన 1.60 లక్షల కుళాయిలను పూర్తిచేస్తే నూరుశాతం లక్ష్యం నెరవేరుతుందని ఎస్ఇ తెలిపారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

మిర్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో రైతులు మిర్చి పంటను పెద్దఎత్తున సాగు చేస్తున్నారని, తామర పురుగు కారణంగా వారు తీవ్రంగా నష్ట పోతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన మిర్చి పంటను తాము పరిశీలించినట్లు తెలిపారు. ఎగురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. మార్కాపురం డివిజన్‌లో భూగర్భ జలాలు అడుగంటినట్లు తెలిపారు. 400 నుంచి 700 అడుగులు లోతులో బోర్లు వేసినా నీరు పడడం లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మూడు జిల్లాల పరిధిలోని పొలాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి వెంటనే పూర్తి చేయాలన్నారు. నిర్వాహితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ విడుదల చేయాలన్నారు. ఈ నెల 6న తెలంగాణా నుంచి అఖిల భారత రైతు జాతాతో దోర్నాలకు రానున్నట్లు తెలిపారు. ఎఐకెఎస్ అఖిల భారత మహాసభలు ఈ నెల 13 నుంచి 16 వరకూ కేరళా రాష్ట్రంలోని త్రిపురలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా తెలంగాణా రాష్ట్రంలోని జనగాం తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య స్థూపం నుంచి జాతా ప్రారంభమై పల్నాడు జిల్లా మీదుగా ఈనెల 6వ తేదీ మధ్యాహానికి దోర్నాల చేరుకుంటుందని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు, రైతుల సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి దేశంలోని 500 రైతు సంఘాలతో పోరాటాలు చేయడంతో తోక ముడిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతు సంఘానికి కోటి మంది సభ్యులు ఉన్నారని,ఆ సభ్యులే రైతులకు ఎంతో అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రాజశేఖర్, మార్కాపురం డివిజన్ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, దావీదు, పిచ్చయ్య, ఏసోబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

మార్కాపురంలో మట్టి మాఫియా

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పరిధిలో ఇటీవల రూ. కోటికి పైగా విలువ చేసే మట్టి తరలిపోయింది. ఆ గ్రామ పరిధిలో గ్రావెల్ కోసం ప్రభుత్వ భూముల్లో కాదు... గ్రామాలకు, పొలాలకు అనుకూలంగా నిర్మించిన రహదారులను సైతం మట్టి మాఫియా వదల్లేదు. రహదారుల్లో ఎక్కడబడితే అక్కడ యంత్రాల సాయంతో రాత్రుల్లో మట్టిని తరలిస్తున్నారు. తెల్లారేసరికి రహదారి గోతుల మయంగా కనిపిస్తోంది. ఈ విషయంపై ప్రజలు భూగర్భ శాఖ అధి కారులకు పలుమార్లు సమాచారం అందించారు. వస్తున్నామనే సమాధానం తప్ప అక్కడకు వచ్చింది లేదు. ఫొటోలతో సహా అధికారుల వాట్సాప్ నెంబరుతో చేరవేసినా ఫలితం ఉండటం లేదు. అధికారులు, మట్టి మాఫియా స్వార్ధంతో కొన్ని గ్రామాల ప్రజలు పొలాలకు వెళ్లే రహదారులను సైతం కోల్పోవాల్సి వస్తోంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అక్రమ మట్టి తోలకాలతో రహదారులు దెబ్బతిని గోగులదిన్నె, సూరెపల్లి, తుమ్మలచెరువు, జగన్నాధపురం, తాడివారిపల్లె మార్గాల్లో పొలాల రాకపోలకు అంతరాయం కలుగు తోంది. మార్కాపురంలో గనులు మరియు భూగర్భ శాఖ అధికారుల వ్యవహారశైలిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

మరణంలోనూ వీడని స్నేహం

(మొదటి పేజీ తరువాయి)

శివ కోటేశ్వర రెడ్డి మృత దేహం కుంట అడుగు భాగాన మట్టిలో ఇరుక్కుపోయి కనిపించింది. అనంతరం ఒడ్డుకు చేర్చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూసలపాడు గ్రామంలో విషాదం

ఆర్మీలో విధులు నిర్వహిస్తూ సెలవుపై ఇంటికి వచ్చి సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి చెందడంతో పూసలపాడు గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి రైతు కర్నాటి వెంకటరెడ్డి, సుబ్బమ్మ(లేటు) దంపతుల చిన్న కుమారుడైన రామ చంద్రారెడ్డి రెండేళ్ల క్రితం ఆర్మీలో జవాన్‌గా చేరి సిక్కింలో విధులు నిర్వహిస్తున్నాడు. తల్లి చిన్నతనంలోనే చనిపోయింది. అల్లారుగా ముద్దుపెంచుకున్న కుమారుడు విగత జీవిగా పడిఉండటం చూసి వెంకటరెడ్డి కన్నీరు మున్నీరుగా విలపించాడు.

– మార్తాలా చిన్న పుల్లారెడ్డి, రాములమ్మ దంపతుల చిన్న కుమారుడైన శివ కోటేశ్వర్ రెడ్డి రెండేళ్ల క్రితం ఆర్మీలో జవాన్‌గా చేరి పంజాబ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల ప్రమోషన్ మీద వేరే రాష్ట్రానికి వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సెలవుపై ఇంటికి వచ్చాడు. అవసాన దశలో అక్కరకు వస్తాడనుకున్న కుమారుడు నీటికుంటలో పడి మృతిచెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు.

సంపద తయారీతో ఆదాయం: డీఎల్‌పిఒ

ప్రజాశక్తి-పంగులూరు: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ద్వారా, గ్రామ పంచాయతీలు ఆదాయాన్ని పెంచుకోవాలని, చీరాల డిఎల్‌పిఒ వెంకట్రావు అన్నారు. గురువారం పంగులూరులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం షెడ్డు నుంచి డిఎల్‌పిఒ వెంకట్రావు, ఈఓఆర్డి రాంబాబు, గ్రామపంచాయతీ సెక్రటరీ సునీత, గ్రామ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గ్రామ నాయకుడు గుడిపూడి రామారావు, వార్డు మెంబర్లు తలపనేని రామారావు, పాలపర్తి చింపరయ్య, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు సక్రమంగా అందించాలి

ప్రకాశక్తి-చీరాల: సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను సకాలంలో అందించాలని నియోజకవర్గం ప్రత్యేక అధికారి కెఎస్ అబ్దుల్ సత్తార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు చీరాల మండలంలోని ఈపూరుపాలెం 3, 4వ సచివాలయాలను, దేవాంగపురి 1 మరియు 2వ సచివాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె నేతాజీతో కలిసి తనిఖీ చేశారు.

పనిచేయకపోతే సెలవుపై వెళ్లండి: రావి

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో పర్చూరు మండల విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి వైసిపి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త రావి రామనాథంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాల్లో పనిచేయని అధికారులపై రామనాథం బాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ సభ్యులు కొల్లా గంగా భవాని, ఎంపిపి మేకా ఆనంద కుమారి, తహశీల్దారు నెహ్రూ బాబు, ఎంపిడిఒ జి లక్ష్మీదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ సతీష్‌చంద్ర, ఎంఇఒ డి నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి కోట ప్రసన్న, దేవదాయ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి- ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు మండలం ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడపర్తి పేరిరెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక విన్యాసాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుని భవనం శివలీల, పెంట్యాల పావని, బండారు అనిల్ కుమార్, అంబటి సురేష్, వసంత రఘుబాబు, పెండ్యాల రాధిక, గోబిదేశి ఆదినారాయణ, వరికల్లు బ్రహ్మయ్య, గోరంట్ల సంధ్యారాణి, అంబటి అపర్ణ, కంబాలపాటి నరసయ్య పాల్గొన్నారు.

ఇంకొల్లులో విద్యార్థుల విన్యాసం

కడవకుదురులో 'గడప గడపకూ'

ప్రజాశక్తి-చిన్నగంజాం మండలంలోని కడవకుదురు గ్రామంలో గురువారంనాడు 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం గురువారంతో 164 రోజులు పూర్తి చేసుకుంది. దీనిలో భాగంగా మండల స్థాయి, సచివాలయ స్థాయి ఉద్యోగులను వెంట పెట్టుకుని పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు ప్రతి గడపనూ సందర్శిస్తున్న సందర్భంగా ప్రతి కుటుంబ సభ్యుడు జగనన్న ప్రభుత్వంలో మీ ఆధ్వర్యంలో అర్హత ఉన్నంత వరకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మా పేద కుటుంబాలకి ఈ ఆర్థిక సాయం ఎంతగానో మేలు చేస్తుందని గ్రామ ప్రజలు పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబుకు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో కడవకుదురు సర్పంచ్ జి శివకుమారి, ఇఓ ఎన్ సూర్యనారాయణ, నాయకులు జి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:210/2019

బత్తుల కొండయ్య అలియాస్ మాలకొండయ్య ..వాది

వర్సెస్

నంద్యాల మోహన్‌రావు ... ప్రతివాది

టు,
నంద్యాల మోహన్‌రావు తండ్రి :రామయ్య,
సలకనతల గ్రామం, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా. సెల్ :9494812815

పై దావాలో మీరు ప్రతి వాదివై ఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది : 07-12-2022 న ఉదయం 10:30 గంటలకు మీరు గాని మీ తరుపు లాయర్ గారి ద్వారా వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడును తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పొదిలి
తేది:01-12-22

ఇట్లు
బొమ్మరాజు సురేష్‌కుమార్
వాది తరపు అడ్వకేట్,
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ : 9866280305.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జడ్జి మరియు 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

F.C.OP87/2022

మిరియాల శ్రీను .....పిటిషనర్

Vs

మిరియాల @ శ్రీపతి విజయలక్ష్మి. ...రెస్పాండెంట్

టు,
మిరియాల @ శ్రీపతి విజయలక్ష్మి
W/o శ్రీను, R/o ఏకలవ్య నగర్, పివిఆర్ బాయ్స్ హై స్కూల్ వెనుకవైపున,ఒంగోలు, ప్రకాశం జిల్లా

పిటిషనర్ మీపై విడాకులు కోరుచూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. రెస్పాండెంట్ అయిన మీకు పిటిషన్ లో నోటీసు జారీ నిమిత్తం తేదీ 15.12.2022 నకు వాయిదా వేసినారు. సదరు తేదీన మీరు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుప వలసినది, లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి అనుమతి మేరకు//

ఇట్లు,
నగరికంటి శ్రీనివాసరావు,
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ గౌరవ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఎక్సైజ్ కోర్టు, ఒంగోలు

M.C: 09/2022

ఆవుల సంపూర్ణ మరియు ఇద్దరు ...పిటిషనర్

Vs

ఆవుల వెంకటేశ్వర్లు ...రెస్పాండెంట్

టు,
ఆవుల వెంకటేశ్వర్లు సన్నాఫ్ సాంబశివరావు ఆర్టీసీ డ్రైవర్, R/o D.No : 9-320, బొడ్డువానిపాలెం గాంధీనగర్, మేదరమెట్ల గ్రామం,కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా

పిటిషనర్స్ మీ నుండి మనోవర్తి కోరుచూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. రెస్పాండెంట్ అయిన మీకు పిటిషన్ లో నోటీసు జారీ నిమిత్తం తేదీ 16-12-2022 నకు వాయిదా వేసినారు. సదరు తేదీన మీరు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది, లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

//కోర్టు వారి అనుమతి మేరకు//

ఇట్లు,
నగరికంటి శ్రీనివాసరావు,
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

IA 927/2019
OS 375/2012

1. పందికుమారి భర్త (లేటు) రాజారావు
2. పందికోటేశ్వరీ మైనరు గార్డియన్ తల్లి

....వాది/పిటీషనర్

మరియు

1.తుమ్మలగుంట ప్రసాద్ (డైడ్)
2. జె.ఎయ్.ఎల్ రాణి భర్త (లేటు) ప్రసాద్ -64 సం.లు
3. తుమ్మలగుంట శ్రీకర్ తండ్రి (లేటు) ప్రసాద్ - 39 సం.లు
4. తుమ్మలగుంట విజిత తండ్రి (లేటు) ప్రసాద్ - 36 సం..లు
5. తుమ్మలగుంట సవిత తండ్రి (లేటు) ప్రసాద్ -35 సం.లు ....ప్రతివాదులు/ రెస్పాండెన్స్

పై వారి అందరి నివాసం మహేంద్రనగర్ 1వ లైను, ఒంగోలు

పై నెంబరు దావాలో కోర్టువారు మీకు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీనోటీసు నిమిత్తం తేది. 9-12-2022 న కు వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10 గంటల 30 నిమిషములకు పై తెలిపిన కోర్టునకు స్వయంగాకాని లేదా మీ వకీలు ద్వారాకాని హాజరై మీ అక్షేపనులు తెలుపకొనవసయును. లేని ఎడలా మీపరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

//కోర్టు వారి అనుమతి మేరకు//

ఇట్లు
పి.డి.వి.ఎ.లింకన్
అడ్వకేట్,ఒంగోలు
రిజిష్టరు నెం.430/86

IN THE COURT OF THE VTH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD TELANGANA

O.S.No. 2301 OF 2021

BETWEEN:
M/s. Aurobindo Pharma Ltd. ....Plaintiff

AND

Sunkara Ramadevi and Others. ....Defendants

To,
1.Sunkara Ramadevi D/o. Veeraraghavaiah, R/o. H.No. 6-64, Nuthala padu, Prakasham Dist. A.P. - 523169
2. Nallapu Venkat Reddy S/o. N. Rami Reddy R/o. H.No. 3-121, Gorijavolu Guntapaless, Guntur Dist. A.P. 522 015.
.... Defendants No. 2&3

Whereas the Plaintiff Company filed the above suit against you for recovery of damages/money. The above suit is posted to **08.12.2022** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with you defense if any at **10:30** a.m. on the above said date before the hon'ble Court, failing which the suit will be heard and determined exparte

(BY ORDER OF THE HON'BLE COURT)

M/s. R. CHAKRADHAR,
V. VIMALANAND
Advocates
#6-1-295/1, Padmaraonagar,
Secunderabad-2.

St. ANN'S COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(AUTONOMOUS)
(Accredited by NBA, IE(I) & NAAC with 'A' Grade; Permanently Affiliated to JNTUK)
CHIRALA – 523 187, Prakasam District; Phone No. 08594 – 247500

Applications are invited for admission into 1st MBA & MCA Spot & Category B seats under Management quota.

PG Courses	MBA	MCA
Spot Admission Vacancy in 'A' Category	59	03
Vacancy in 'B' Category	36	18

Interested Candidates may submit the application in person/online (principal@sacet.ac.in) along with copies of certificates on or before 05.12.2022. Admissions shall given as per the guidelines of APSCHE. Further details visit www.sacet.ac.in.

Sd/- PRINCIPAL

For Details Contact: 9848051026; 9848370999; 9000021179

St. ANN'S COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(AUTONOMOUS)
(Accredited by NBA, IE(I) & NAAC with 'A' Grade; Permanently Affiliated to JNTUK)
CHIRALA – 523 187, Prakasam District; Phone No. 08594 – 247500; www.sacet.ac.in

SPOT ADMISSIONS INTO 1st YEAR B. TECH. ON 05-12-2022

Spot Admissions will be held at the college campus from 10:00 am to 4:00 pm on 05-12-2022 to fill up the following unfilled seats in "A" Category. The candidates of OC/BC/SC/ST/EWS who have not taken admission in any college so far and qualified in APEAPCET-2022 or qualifying Intermediate or 10+2 and not secured less than 45% for OC or 40% for BC/SC/ST marks in that order of preference are eligible for spot admissions. Further details visit www.sacet.ac.in

B. Tech. – Branches	CSM	CIV	ECE	CSO	CSC	CSD	CSE	MEC
Vacancy Position	--	21	--	--	--	--	--	23
NOT REPORTED	01	--	03	01	02	01	03	--

PRINCIPAL

For Further Details Contact: 9848051026; 9848370999; 9000021179

ప్రజాశక్తి

శుక్రవారం 2 డిసెంబరు 2022

వైద్యుల నిర్లక్ష్యం.. మూగజీవికి శాపం

ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఎద్దు

ప్రజాశక్తి-పంగులూరు

ఉదయం లేచింది మొదలు, వ్యవసాయం పనిలో ఉంటూ యజమానికి అండగా నిలిచిన మూగ జీవి, మైసూర్ ఎద్దు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. మూడేళ్లుగా తన కుటుంబ జీవనానికి ఎంతో ఉపయోగపడుతూ, నేడు అస్మాత్తుగా అనారోగ్యానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎద్దులు చూసి యజమాని మారాబత్తిన శ్రీనివాసరావు విలపిస్తున్నాడు. వైద్యుల నిర్లక్ష్యమే ఈ స్థితికి కారణమని ఆరోపిస్తున్నాడు. మండల కేంద్రమైన పంగులూరు గ్రామానికి చెందిన, మారాబత్తిన శ్రీనివాసరావు, గత 15 సంవత్సరాల నుంచి ఎద్దుల వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నాడు. సెంటు భూమి లేకున్నా 'నా ఎద్దులే నాకు జీవనాధారం' అని శ్రీనివాసరావు చెప్పుకుంటాడు. మంగళవారం ఎప్పటిలాగానే తన మైసూర్ ఎడ్లతో వ్యవసాయం చేయడానికి పొలంలోకి వెళ్లాడు. ఉన్నట్టుండి ఒక ఎద్దు కిందపడిపోయింది. వెంటనే వ్యవసాయాన్ని ఆపేసి, దానిని చిన్నగా ఇంటికి తీసుకొచ్చాడు. వెంటనే గోపాలమిత్రకు చూపించి, స్థానికంగా ఉన్న ప్రభుత్వ

చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఎద్దు

పశువైద్యశాలకు తీసుకెళ్లాడు. ఆ హాస్పిటల్లో రెగ్యులర్ డాక్టర్ లేడు. ఇన్‌ఛార్జి డాక్టర్‌గా ఉన్న రామకూరు డాక్టర్ వచ్చి ఎద్దును చూశాడని, అయితే ఆ ఎద్దుకు వచ్చిన సమస్య ఏమిటో చెప్పకుండానే వెళ్లిపోయాడని శ్రీనివాసరావు ప్రజాశక్తి ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆసుపత్రి దగ్గర వైద్యం చేసే వాళ్లు కనిపించకపోవడంతో లాభం లేదని ఎద్దును ఇంటికి తీసుకువచ్చిన శ్రీనివాసరావు, తెలిసిన వారి ద్వారా కొంత వైద్యం చేయించాడు. అయినా సాయంత్రానికల్లా ఎద్దు నిలబడలేకపోవటం, కళ్లు తిరిగి పడిపోవడం వంటి లక్షణాలు కనిపించాయి. తరువాత వైద్యుల కోసం ప్రయత్నించినా ఫలితం రాలేదని శ్రీనివాసరావు చెప్పాడు. గురువారం సాయంత్రం ఐదు గంటల నుంచి, ఎద్దులో విపరీతమైన మార్పు వచ్చి స్పృహ లేకుండా పడిపోయింది. మూడేళ్ల క్రితం కొన్న ఎద్దు ఇంతకాలం శ్రమచేసి తమను పోషించిన ఎద్దు తమ కళ్ల ముందే జీవచ్ఛవంలా పడిపోవటం జీర్ణించుకోలేకపోతున్నామని శ్రీనివాసరావు ఆవేదన చెందారు. రూ.80 వేల విలువచేసే ఎద్దును కోల్పోతే, తాను మరల వ్యవసాయాన్ని ఎలా కొనసాగించాలని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ సందర్భంగా ఎద్దును పరిశీలించిన రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి, తలపనేని రామారావు మాట్లాడుతూ, డాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఎద్దు చనిపోతుందని, డాక్టర్ అందుబాటులో ఉంటే తప్పకుండా బ్రతికేదని అన్నారు. తక్షణమే పంగులూరు పశువైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్ని నియమించాలని డిమాండ్ చేశారు.

అడ్డరోడ్డు జంక్షన్లో బస్సును ఢీకొన్న కంటైనర్ లారీ

బస్సును ఢీకొన్న కంటైనర్

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం, అడ్డరోడ్డు జంక్షన్‌లో గురువారం ఉదయం, వినుకొండ నుంచి విజయవాడ వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ అద్దె బస్సును, తమిళనాడు నుంచి కార్లు లోడుతో హైదరాబాద్ వెళుతున్న కంటైనర్ లారీ అతివేగంతో పోతూ బస్సును ఢీకొంది. బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నారు. ఎవరికి ఎలాంటి గాయాలు లేకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. త్రుటిలో పెను ప్రమాదం నుంచి ప్రయాణికులు తప్పించుకున్నారు. లేకుంటే భారీ ప్రాణనష్టం జరిగి ఉండేదని అంటున్నారు. ఈ జంక్షన్ అద్దంకి, నార్కెట్‌పల్లి రహదారిపై ఉంది. ఈ జంక్షన్ గుండా హైదరాబాద్, గుంటూరు వైపు, మద్రాస్, కర్నూలు వైపు వెళ్లే వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ జంక్షన్‌లో నాలుగు వైపులా రహదారిపై ఉన్న స్పీడ్ బేకర్లు బలంగా లేకపోవడంతో వాహనాలు అతివేగంగా వెళుతూ ఢీకొంటున్నాయి. ఇటీవల కూడా జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, అద్దంకి నుంచి వస్తూ, ఈ జంక్షన్‌ను పరిశీలించారు. ఇప్పటికైనా ఈ జంక్షన్‌లో ప్రమాదాలు జరగకుండా వేగనిరోధకాలు ఏర్పాటు చేసి వాహనాల అతివేగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుని, ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా చీరాల రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ కమిటీ హాల్లో గురువారం 20 మంది ఎయిడ్స్ రోగులకు పౌష్ఠికాహారం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు డాక్టర్ బాబూరావు మాట్లాడుతూ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్‌లో ప్రథమ స్థానంలో వున్నదని అన్నారు. ప్రతిరోజూ డాక్టర్ సలహాతో మందులు వేసుకొంటూ, బలమైన పౌష్ఠిహారం తీసుకొంటూ, వ్యాయామం చేస్తూ, వ్యాధినిరోధక శక్తిని పెంచుకుంటే 90 ఏళ్లు భయం లేకుండా బతక వచ్చునని వారికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబూరావు, సిహెచ్ బాలవెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, డివి సురేష్, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ సుభాషిణి, నళిని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ విజయలక్ష్మి విస్తృత పర్యటన

ప్రజాశక్తి-చిన్నగంజాం: స్థానిక మండల పరిధిలో గురువారం ఎంపిడిఒ డి విజయలక్ష్మి విస్తృతంగా పర్యటించారు. కడవకుదురు పంచాయతీ పరిధిలోని సచివాలయం-1, గొనసపూడి సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయాల సిబ్బందిలతో మాట్లాడారు. మొత్తం రోజుకు ఎన్ని సర్వీసులు వస్తున్నాయో పరిశీలించారు. జివిఎస్‌డబ్ల్యుఎస్ సర్వీసులు, బయోమెట్రిక్ హాజరు, సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ లబ్ధిదారుల, సంక్షేమ పథకాల బోర్డులను పరిశీలించారు. గ్రామంలో ఉన్న ఎంపిపి స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. సచివాలయాల బిల్డింగ్‌లను, నాడు-నేడు స్కూల్స్‌ను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నిర్దేశించిన లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి శివకుమారి, ఇఒ ఎన్ సూర్యనారాయణ, వైసిపి నాయకులు జి రామకృష్ణారెడ్డి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.
ఈ క్రింది వార్తకు ఫోటో పంపిస్తున్నామ్. రైటప్

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండలంలోని క్రిష్టంశెట్టిపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోనికి వచ్చింది. వివరాల ప్రకారం మంగళవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాధ అనే మహిళ స్థానిక మొక్కజొన్న పొలంలో శవమై తేలింది. ఘటన స్థలంలో మృతురాలిని పరిశీలించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

గాయాలపాలైన వెంకటరెడ్డి

పెద్దదోర్నాల పట్టణంలోని నటరాజ్ సెంటర్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. అద్దంకి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నటరాజ్ సెంటర్ వద్ద మలుపు తిరిగే క్రమంలో చింతల అగ్రహారం గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటరెడ్డి అనే వ్యక్తి బస్సు తగుతుందనే ఉద్దేశంతో వెనక్కు జరిగే క్రమంలో కింద పడ్డాడు. దీంతో కాలు టైరు కింద పడడంతో కాలు నుజ్జునుజ్జు అయింది. క్షతగాత్రుడిని వెంటనే 108 సహాయంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మైరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు. ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందరినీ గౌరవంగా చూడాలి: జడ్జి

ప్రజాశక్తి-అద్దంకి

సమాజంలో ప్రతి ఒక్కరినీ గౌరవంగా చూడాలని అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని గురకాయపాలెం యుపిహెచ్‌సి వైద్యశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు నాదెండ్ల హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి బి బాబునాయక్ మాట్లాడుతూ హెచ్‌ఐవి ఉన్నవారికి కూడా ఆస్తిలో సమాన భాగం ఉంటుందని అన్నారు. వారిని సమాజంలో గౌరవంగా చూడాలన్నారు. వారు కూడా ఉచిత న్యాయ సహాయం, న్యాయవాదిని పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిపి వై రమేష్‌బాబు, న్యాయవాదులు ఎస్‌కెఎం రఫీ, సిహెచ్ ఆంజనేయులు, వైద్యులు ఎన్ జయచంద్రరావు, ఆర్ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: ఎయిడ్స్ వ్యాధి నివారణపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని కోరింది. లైంగిక సంబంధాల విషయంలో మరింత జాగ్రత్తలతో వ్యవహరించాలని నిపుణులు తెలియజేస్తున్నారని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జగదీష్ కుమార్ అదనపు జూనియర్ సివిల్ గేట్స్

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్

రూపశ్రీ హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, తాహెర్ అహ్మద్, ఎల్ మోషే, కోర్టు సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల: హెచ్‌ఐవి బాధితులను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదుకొని వారికి చేయూతను అందించాలని డాక్టర్ డేవిడ్‌సన్ సాల్మన్ అన్నారు. గురువారం ఎయిడ్స్ డే సందర్భంగా హెచ్‌ఐవి నివారణపై షాడో సంస్థ ఆధ్వర్యంలో ఎస్‌ఎంఎల్‌జె కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షాడో సంస్థ కోఆర్డినేటర్ రాజా సాల్మన్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఆరు సెకండ్లలో ఒకరికి హెచ్‌ఐవి వ్యాపిస్తోందని అన్నారు. అలాగే వివాహానికి ముందు యువత అందరూ హెచ్‌ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్‌ఐవి బాధితులతో కలిసి మాట్లాడినా, వారి వస్తువులు వాడినా హెచ్‌ఐవి సోకదని స్పష్టం చేశారు. హెచ్‌ఐవి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పుష్పరాజు, శీలం సాగర్, సునీత, మంజుల, సుమ, చిన్న పాప తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ కార్యకర్త మృతి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ అంగన్‌వాడీ కేంద్రం-2లో అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్న గొడ్డేటి అరుణ ప్రియదర్శిని(30) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. సీసీ కాంపౌండ్‌లోని ఆమె స్వగృహంలో పార్థివ దేహాన్ని సందర్శించి సిఐటియు నాయకులు టి ఆవులయ్య, బి నర్సింహులు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డి స్వర్ణ, జె ఆనమ్మ,

అరుణ ప్రియదర్శినికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు గాలెమ్మ, సుబ్బలక్ష్మి, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కారు, బైక్ ఢీ.. వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని కలుజువ్వలపాడు మలుపు వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న మోటార్ బైక్‌ను కారు ఢీకొనడంతో అతనికి గాయాలైన సంఘటన గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం కంభం మండలంలోని ఎల్ కోట నుంచి కొనకనమిట్ల మండలంలోని ఓ గ్రామానికి పిల్లి బాలరాజు బైక్‌పై వెళ్తుండగా కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో పిల్లి బాలరాజుకు గాయాలు కావడంతో క్షతగాత్రున్ని 108 వాహనం ద్వారా మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అతనికి చెయ్యి విరగడంతో అక్కడ నుంచి ఒంగోలుకు తరలించారు. తాడివారిపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఆర్య

'ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలను అరికట్టండి'

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: పదో తరగతి మార్కుల లిస్ట్ కోసం అక్రమంగా వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య గురువారం జిల్లా ఉప విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలో కొన్ని ప్రభుత్వ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చే మార్కు లిస్టుల కోసం ఎవరికి అందినంత వాళ్లు దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై విసుగు చెందిన కొందరు తల్లిదండ్రులు విద్యార్థులు ఎస్ఎఫ్ఐ దృష్టికి విషయాన్ని తీసుకొచ్చారని, మార్కుల లిస్టు కోసం డబ్బులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నామని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి మార్క్స్ మెమో కోసం ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదనే విషయాన్ని విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ షాకుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి: చీమకుర్తి మండలం మైలవరంలో విద్యుత్ షాకుతో ఓ వ్యక్తి మృతిచెందాడు. గ్రామానికి చెందిన మద్దారపు వెంకటరావు(45) ఈ ప్రమాదంలో మృతిచెందాడు. వరి పొలంలో సేద్యం పనులు చేస్తుండగా విద్యుత్ వైరు తగిలి షాకుకు గురయ్యాడు. మృతుడి కుమారుడు మద్దారపు మురళీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ బాపట్ల పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ పివి రమాదేవి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, గ్రామశిరి పిడి శ్రీనివాసరెడ్డి, రంగారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

- ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మేదరమెట్ల

ఈ నెల 8,9,10 తేదీలలో రాష్ట్రంలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు అన్నారు. గురువారం మేదరమెట్లలో వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ తేదీన భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సభలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బృందాకారత్, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు విజయ రాఘవన్, బి వెంకట్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాట్ల మాణిక్యరావు, కంచర్ల సురేష్, నందికోలు సుబ్బారావు, రవీంద్రబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

ట్రైసైకిళ్లను అందజేస్తున్న వైసిపి చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

'గడపగడపకూ'లో ట్రైసైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-వేటపాలెం: గడపగడకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కరణం వెంకటేష్‌బాబు వికలాంగులకు ట్రైసైకిల్స్ పంపిణీ చేశారు. గరువారం వేటపాలెం సచివాలయం-2 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లాలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. జగనన్న పాలనలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు, అర్హులైన వారందరికీ ఇంటి ముంగిటికే అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జగనన్న విద్యాదీవెన, అమ్మఒడి, సామాజిక పింఛన్లు అందుతున్నాయా లేవా అంటూ ఆరా తీశారు. ఉమ్మడి గ్రామ సమస్యలపై తక్షణమే మండల ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ, ఏపిఎం బి శ్రీనివాసులు పంచాయతీ రాజ్ సెక్రెటరీ హరిబాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వేటపాలెం నాయకులు అందే కృష్ణ, జిడుగు మస్తాను, షకిల్, షమీమ్, మున్నంగి అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్, పృథ్వీ చంద్రమోహన్, ఖాదర్, మ్యాత్యూస్, అందే రాజేష్, అందే శ్రీను, చుండూరి మనోజ్, కరణం మురళి, ఖజీ, పిట్టు హనుమంతరావు, బొడ్డు సుబ్బారావు, కట్ట గంగయ్య (మాజీ సర్పంచ్), చల్ల జనార్ధన్, జమ్మి ప్రసాద్‌రెడ్డి, ఛైర్మన్ కావూరి తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉంటేనే భవిష్యత్తు: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వ్యసనాలకు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎస్‌పి వకుల్ జిందాల్ పేర్కొన్నారు. విద్యాలయమనే చెట్టు కింద విద్యనభ్యసిస్తున్న వారంతా సోదరభావంతో మెలిగితే ర్యాగింగ్ అనే మాటకు అవకాశం ఉండదని ఆయన అన్నారు. బాపట్ల పట్టణంలోని అగ్రికల్చర్ కళాశాలలో గురువారం జరిగిన సదస్సులో ఎస్‌పి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రపంచాన్ని వణికిస్తున్న మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, యాంటీ ర్యాగింగ్, దిశా యాప్, మహిళలపై జరిగే నేరాల గురించి కళాశాల విద్యార్థులకు ఎస్‌పి అవగాహన కల్పించారు. ర్యాగింగ్ గురించి మాట్లాడుతూ కళాశాలలో కొత్తగా వచ్చే విద్యార్థుల పట్ల సహృదయ భావనతో, స్నేహపూర్వకంగా మెలగాలని, సీనియర్లకు జూనియర్లకు మంచి స్నేహపూర్వక వాతావరణం ఉంటే భవిషత్తులో ఇరువురు ఒకరినొకరు సహాయం చేసుకుంటారని పేర్కొన్నారు. జూనియర్ల పట్ల

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

సీనియర్లు అసభ్యకరంగా మాట్లాడుతూ శారీరకంగా, మానసికంగా వేధించే విధంగా ర్యాగింగ్ చేస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని ఎస్‌పి హెచ్చరించారు. యాంటీ ర్యాగింగ్ యాక్ట్ ప్రస్తుతం అమలులో ఉందని తెలిపారు. ప్రతి కళాశాలలో యాజమాన్యం వారి పర్యవేక్షణలో యాంటీ ర్యాగింగ్ టీం ఉంటుందని, ర్యాగింగ్ చేసే వారిపైన ఎప్పుడూ నిఘా ఉంటుందని, ఒక్కసారి ర్యాగింగ్ కేసు నమోదయితే ఇక ఎటువంటి ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత ఉండదని ఎస్‌పి తెలిపారు. దిశ యాప్ ప్రతి ఒక్కరి మొబైల్‌లో డౌన్లోడ్ చేసుకొని ఇన్‌స్టాల్ చేసుకోవాలని, ఏదైనా అనుకోని ఆపద ఎదురైనప్పుడు ఆపద నుంచి రక్షణ పొందటానికి దిశ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్‌పి తెలిపారు. ఇటీవల నెల్లూరులో ఒక మహిళపై అత్యాచార యత్నం జరుగుతుండగా ఆమె దిశా యాప్ ఉపయోగించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుని ఆమెను రక్షించారని తెలిపారు. గంజాయి, హెరాయిన్, సిగరెట్టు వంటి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని ఎస్‌పి సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు, డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, కాలేజీ డీన్ జి రామచంద్రరావు, ప్రొఫసర్ వి శ్రీనివాసరావు, ప్రొఫసర్ లాల్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రేపల్లె

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఒ పార్థసారథి

సచివాలయ సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని బాపట్ల జిల్లా రేపల్లె ఆర్డీవో పార్థసారథి పేర్కొన్నారు. గురువారం మండలంలోని అరవపల్లి పంచాయతీ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుతున్నాయా లేదా అన్న అంశాలను ఆరా తీశారు. అదేవిధంగా ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు, రైతులు, విద్యార్థులు సచివాలయానికి వచ్చి తమకు కావలసిన ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలను సచివాలయం చుట్టూ తిప్పుకునేలా సిబ్బంది చేయరాదని సూచించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి సమయానికి కార్యాలయానికి రావాలని ఆదేశించారు. ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు సచివాలయ సిబ్బంది చేసినచో వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయంలోని రికార్డులు పరిశీలించి సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోయ బాబు నాంచారయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-నిజాంపట్నం

డిమాండ్స్ నెరవేర్చాలని నిరసన చేస్తున్న కార్మికులు

మండలంలోని భవన నిర్మాణ కార్మికుల కోరికల దినోత్సవం పేరుతో గురువారం దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ పిలుపు మేరకు అడవులదీవి సెంటర్లో దేశవ్యాప్తంగా భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు డిమాండ్స్ నిరవేర్చాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు భద్రత కల్పించాలని, పింఛన్లు ఇవ్వాలని, ప్రమాదాలు జరిగితే అదుకోవాలని కోరారు. అదేవిధంగా ఆంధ్రరాష్ట్రంలో బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులు భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సాయం అందించటానికి ఉన్న 12 రకాల పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ కోరికల దినోత్సవంలో భాగంగా అయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ రంగంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జె ధర్మరాజు మాట్లాడుతూ బాపట్ల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభ రేపల్లెలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 4వ తేదీన నెహ్రూ బొమ్మ వద్ద నిర్వహించే బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ భవన నిర్మాణ కార్మిక సంఘం అడవులదీవి యూనియన్ నాయకులు ఎస్ కరిముల్లా, కన్నా శ్రీనివాసరావు, కొండపల్లి శ్రీనివాసరావు, రేపల్లె నియోజకవర్గం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జె ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి రేషన్ బియ్యం అక్రమ రవాణాలో

ఉప తహాశీల్దారు, ఇతర సిబ్బంది సస్పెన్షన్

ప్రజా శక్తి-బాపట్ల జిల్లా

పౌర సరఫరాల శాఖకు చెందిన అద్దంకి గోదాములో జరిగిన అవినీతిపై స్పందించిన జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు చర్యలు తీసుకున్నారు. అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో రుజువు కావడంతో క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు సంయుక్త కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖలోని అద్దంకి గోదాములో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై తక్షణమే విచారించామని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకున్నామన్నారు. ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా పౌర సరఫరాల శాఖకు చెందిన అద్దంకి గోదాము ఇన్ ఛార్జ్, ఉప తహశీల్దార్ షేక్ అహమ్మద్ షఫీని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. గోదాము డేటా ఎంట్రీ ఆపరేటర్ డి శ్రీదేవిని ప్రభుత్వ సేవలు, విధుల నుంచి పూర్తిగా తొలగించామన్నారు. గోదాములో అక్రమాలకు పాల్పడిన కొంతమంది హమాలీలను తొలగించామని జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గోదాముల నిర్వహణపై పర్యవేక్షణ మరింత పెంచుతామని పేర్కొన్నారు.

సంయుక్త కలెక్టర్ కె శ్రీనివాసులు

60 రోజుల్లోపు ఛార్జిషీట్ దాఖలు చేయాలి

గుంటూరు రేంజ్ డిఐజి త్రివిక్రమ్ వర్మ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గుంటూరు రేంజ్ డిఐజి సిఎం త్రివిక్రమ్ వర్మ వర్చువల్ విధానంలో బాపట్ల జిల్లా పోలీసు అధికారులతో గురువారం రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నిరోధంపై తీసుకుంటున్న చర్యల గురించి సమీక్షించారు. జిల్లాలో పోలీస్ స్టేషన్‌లలో కేసుల విచారణ ఏ దశలో ఉన్నాయో ఆ కేసులు గురించి, ఆ కేసులలో దర్యాప్తు సాగిన తీరు, ఆ కేసులు ఇంకా విచారణ దశలోనే ఉండడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విచారణ దశలో ఉన్న కేసులో డిఎన్‌ఏ రిపోర్ట్, ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్, ఎఫ్‌ఎస్‌ఎల్ రిపోర్టులను త్వరితగతిన పొందాలని కేసు విచారణ వేగవంతంగా చేసి 60 రోజుల్లోపు సంబంధిత కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయాలని, కేసుల్లో విచారణలో అలసత్వం వహించరాదని అధికారులను హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల గురించి సమీక్షించిన డిఐజి అద్దంకి, మేదరమెట్ల, వేటపాలెం,

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్‌పి వకుల్ జిందాల్

మార్టూరు, సంతమాగులూరు, బాపట్ల రూరల్ పరిధిలో ఎక్కువగా యాక్సిడెంట్ల వల్ల మరణాలు సంభవిస్తున్నాయని, ఆ ప్రదేశాలలో యాక్సిడెంట్లు జరగడానికి గల కారణాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారాలను పటిష్టం చేయాలని, వాహన తనిఖీలు నిర్వహించే ప్రదేశాలను, సమయాన్ని ఎప్పటికప్పుడు మార్చుకోవాలని, స్టేషన్ పరిధిలో నివాసం వుండే సస్పెక్ట్‌లు, రౌడీలు, పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులతో, జిఆర్‌పి అధికారులతో సత్సంబంధాలు ఉండాలని, వారి వద్ద నుంచి ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వ్యక్తుల గురించిన సమాచారం తెలుసుకుంటూ ఉండాలని, జైలు నుంచి రిలీజ్ అవుతున్న పాత నేరస్తులకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొని వారి కదలికలపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. వర్చువల్ విధానంలో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్‌పిలు ఏ శ్రీనివాసరావు, పి శ్రీకాంత్, టి మురళీకృష్ణ, జిల్లా ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం మురళీకృష్ణ, జిల్లాలోని ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జగనన్నకాలనీలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కందురు

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల కాలనీలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం నగర పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో జెఎన్‌ఆర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇళ్లనిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇళ్ల ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ నిర్మాణం చేపట్టారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులతో తక్కువ ఖర్చుతో మంచి నాణ్యమైన ఇంటిని నిర్మించేందుకు జెఎన్‌ఆర్ సంస్థ ముందుకు రావడం లబ్ధిదారులకు వరం అన్నారు. ఈసందర్భంగా ఇప్పటికే పూర్తిచేసిన జగనన్న ఇళ్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ వైసిపి అధ్యక్షురాలు ఎస్‌కె నూర్జాహన్ బేగం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కాపురం హౌసింగ్ డి.ఈ. పవన్ కుమార్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట రెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, మాజీ కన్వీనర్ గుజ్జుల సంజీవ రెడ్డి, మాజీ ఎంపిపి, జడ్‌పిటిసిలు కె నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, గూడూరి వినోద్ కుమార్, నగర బిసి సెల్ కన్వీనర్, కంభాలపాడుమాజీ సర్పంచ్ పులగొర్ల శ్రీనివాసులు, కొత్తపులి బ్రహ్మ రెడ్డి, నగరపంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్,గృహనిర్మాణశాఖ ఏఇ జి వెంకట రెడ్డి, వైసిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట రెడ్డి, మాజీ ఎంపిపి, జడ్‌పిటిసిలు కొవెలకుంట్ల నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, మండల వైసిపి కన్వీనర్లు దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, మాజీ కన్వీనర్ గుజ్జుల సంజీవరెడ్డి, గూడూరి వినోద్ కుమార్, పులగొర్ల శ్రీనివాసులు, జెఎన్‌ఆర్ సంస్థ ప్రతినిధులు నారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొత్తపులి బ్రహ్మరెడ్డి, వర్రం ఫిరోజ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందుల

జాబ్ క్యాలెండర్ ఎక్కడ...

నిరుద్యోగులను నమ్మించి నట్టేట ముంచారు
మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ధ్వజం

ప్రజాశక్తి-మార్కాపురం

ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేశారు. అధికారంలోకి వచ్చారు. పాలనపై పట్టు లేదు. అభివృద్ధి వెనక్కి పోతోంది. నిరుద్యోగం పెరుగుతోంది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారంటూ టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. తొలుత పాత బస్టాండు సమీపంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 6వ వార్డు పరిధిలోని నాయుడు వీధి, రథం వీధి, అమ్మవారిశాల బజారులో ఇంటింటికీ వెళ్లి 'ఇదేం కర్మ' పోస్టర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసిపి నేతలు ఎన్నికలకు ముందు జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను నమ్మించారన్నారు. నిరుద్యోగులను ఇప్పుడు నట్టేట ముంచారని విమర్శించారు. ఇప్పుడు నిరుద్యోగులు ఇదేం ఖర్మ అంటున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు ఇదేం ఖర్మ అంటున్నారన్నారు. మద్య నిషేధం అంటూ ఇప్పుడు సొంత బ్రాండ్లు, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. వైసిపి నాయకులు ఇసుక మాఫియా అవతారం ఎత్తి సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకుండా చేశారని, భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి, 35వ వార్డు కౌన్సిలర్లు యేర్వ వెంకటనారాయణరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ జవ్వాజి రామాంజులరెడ్డి, మాజీ కౌన్సిలర్ చిలకపాటి చిన్న వెంకటచెన్నయ్య, టిడిపి నాయకులు సయ్యద్ గఫార్, మర్రి కొండలు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జేసీ అభిషిక్త్ కిశోర్

ఏపీ టూరిజం అభివృద్ధికి చర్యలు : జేసీ

ప్రజాశక్తి- మద్దిపాడు

మల్లవరం గుండ్లకమ్మ ప్రాజెక్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఏపి టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జేసీ అభిషిక్త్ కిశోర్ తెలిపారు. టూరిజం శాఖ పరిధిలోని భూములను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ భూముల వివరాల గురించి తహశీల్దార్ లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం జిల్లా అధికారి దినహార్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతిలేని నిర్మాణాలపై చర్యలు

ప్రజాశక్తి-కనిగిరి

అనుమతులు లేని నిర్మాణాలు,లేఅవుట్లపై చర్యలు చేపట్టటం జరుగుతుందని కనిగిరి మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు తెలియజేశారు. ఆయన కార్యాలయంలో ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించిన అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం, కొత్తపేట తదితర ప్రాంతాల్లో వారితో కలిసి ఆయన పర్యటించారు. నిభందనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా, లేఅవుట్లు వేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎల్‌టిపిలు హబీబ్,రంగారావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని మొగులూరు గ్రామ ముస్లిం కాలనీ ప్రజలకు మేము సైతం స్వచ్ఛంద సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా ఇంటింటికీ నీటిని సరఫరా చేశారు. కాలనీకి నీటిని సరఫరా చేసే పైపులైన్ మరమ్మతులకు గురికావడంతో కాలనీవాసులు నీటి ఇబ్బందికి గురవుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన మేము సైతం స్వచ్ఛంద సభ్యులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరావరా చేశారు. దీంతో కాలనీవాసులకు తాత్కాలికంగా నీటి సమస్య తీరింది. ఈ కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పి.నారాయణ, చిరివెళ్ల నరసింహారావు, ఏకుల రమణారెడ్డి, తమ్మినేని రాజశేఖర్‌రెడ్డి, కర్నాటి మధు, కపయ్య పాల్గొన్నారు.

పక్కా గృహాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని మోడల్ స్కూల్ వద్ద జగనన్న కాలనీ సమీపంలో నివసిస్తున్న 50 కుటుంబాల యానాదులను ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అటవీ ప్రాంతం కావటం, విషసర్పాలు ,జంతువులు సంచరించటం వలన ఇబ్బందిపడుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. యానాదులకు ఇంటి పట్టాలు ,పక్కా గృహాలు మంజూరు చేయటంతోపాటు మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

అడవి నుంచి...
పెరటిలోకి పాకిన 'గంజాయి' సాగు...!

ఇంటి పెరటిలో గంజాయి చెట్టు

ప్రజాశక్తి-మార్కాపురం

గతంలో గంజాయి సాగు గుట్టు చప్పుడు కాకుండా ఎక్కడో నల్లమల అటవీ సమీపంలో సాగుబడిలో ఉండేది. సాగు చేసే వారికి తప్ప జనాలకు తెలిసేది కాదు. గంజాయి మొక్క ఎలా ఉంటుందో కూడా అందరికీ తెలియదు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు... ఇప్పుడు ఇంటి పెరటి దాకా చేరుకుంది. మార్కాపురం పట్టణ పోలీసులకు విశ్వసనీయంగా అందిన సమాచారంతో పెరటిలో గంజాయి సాగు గుట్టు రట్టయింది. స్థానిక బాపూజీ కాలనీలో రెండు గృహాల్లో పెరటిలో గంజాయి సాగుబడిలో ఉంది. ఆ రెండు గుబురుగా పెరిగిన మూడు గంజాయి మొక్కలను పట్టణ ఎస్ఐ శశికుమార్ గుర్తించారు. దాసరి నాగమ్మ, దాసరి పేరయ్యలు ఈ పెంపకానికి ఒడిగట్టారు. గంజాయి దిగుబడిని పట్టణంలో గుట్టు చప్పుడు కాకుండా యువతకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. మార్కాపురం పట్టణ పోలీసులు గంజాయి సాగుపై గురువారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దక్షిణ భారత వ్యాపారులపై కుట్ర

- అమిత్ అరోరా ఎవరో తెలియదు
- మా కుమారుడుకి ఎలాంటి షేర్లు లేవు
- లిక్కర్ స్కాంపై స్పందించిన ఒంగోలు ఎంపీ మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉత్తర భారతదేశ వ్యాపారులు దక్షిణ దేశ వ్యాపారులపై కుట్ర చేస్తున్నారని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాంపై ఒంగోలు ఎంపి మాగుంట స్పందించారు. తమ కుటుంబం గత 70 సంవత్సరాలు లిక్కర్ వ్యాపారంలో ఉందన్నారు. తాము ఎక్కడా అవకతవకలకు పాల్పడలేదన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో తమ కుటుంబం ప్రమేయం లేదనితెలిపారు. ఇదే విషయం గత సెప్టెంబర్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో వెల్లడించడం జరిగిందన్నారు. అమిత్ అరోరా ఎవరో తనకు తెలియదని, తాను ఎవరితోనూ ఫోన్లో సంభాషించ లేదన్నారు. అమిత్ అరోరా నార్త్ ఇండియనా సౌత్ ఇండియనా మీరే ఆలోచించాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో తన పేరు ఉందని కన్సల్టెంట్లు చెప్పారని తెలిపారు. తనకు, తనకుమారుడు మాగుంట రాఘవ రెడ్డికి లిక్కర్ వ్యాపారంలో ఎలాంటి షేర్లు లేవని తెలిపారు. తాను ఎంపిగా ఉన్నానని, త్వరలో తనపై వచ్చిన అభియోగాలపై ఒంగోలులో ప్రెస్‌మీట్ పెట్టి వివరాలు ఇస్తానని ఆయన తెలియజేశారు.

వేతన బకాయిలు చెల్లించాలి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు రమేష్

ప్రజాశక్తి-దరిశి

దరిశి మండలంలో పారిశుధ్య కార్మికులు (క్లాప్‌మిత్ర)గా పనిచేస్తున్న కార్మికులకు 12 నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రమేష్ అన్నారు. గురువారం యూనియన్ నాయకులు ఆలూరి ఇశ్రాయేల్ అధ్యక్షతన స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని రమేష్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు 12 నెలలు వేతనాలు ఇవ్వకపోవడం పై ఇది సంక్షేమ పాలన అని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కార్మికులకు 6 నెలలు వేతనం ఇవ్వాలని కలెక్టరు, డిపిఒలు ఉత్తర్వులు ఇచ్చినప్పటికి ఎందుకని అమలు చేయలేదని ప్రశ్నించారు. 12 నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు అప్పులు పాలై పూట గడవక పస్తులతో పనిచేస్తున్నారని వేతనాలు ఇచ్చేంతవరకు నిరవధికంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపిడిఒ కె కుసుమకుమారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. రెండు రోజులలో సర్పంచుల ద్వారా బిల్లులు పెడతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, నాయకులు సంద వెంకటేశ్వర్లు, ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, ఇస్మాయిల్, దానయ్య, తిరుపతమ్మ, ఎడ్వర్, బాలగురవయ్య, చినవెం కటస్వామి ఆనందరావు, నాంచారయ్యలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థలో చెత్తను తరలించే క్యాబ్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ క్యాబ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఒంగోలు కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో 60 క్యాబ్ ఆటోలు తొమ్మిది నెలలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. డ్రైవర్లకు నెలకు రూ.7500 నుంచి రూ.9వేలు మాత్రమే వేతనం రకరకాలుగా చెల్లిస్తున్నారని వివరించారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. వారికి ఇపిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం నెలకు రూ.18500 అందేలా చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థినులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని మాగుంట సుబ్బరామిరెడ్డి కళాశాలలో చదివిన ఇద్దరు విద్యార్థినులకు ప్రోత్సాహకాలు అందాయని ఆ కళాశాల ప్రిన్సిపల్ ఇ.స్వామి దాస్ తెలిపారు. గురువారం మాగుంట సుబ్బరామిరెడ్డి 27వ వర్ధంతి సందర్భంగా స్వామిదాస్ మాట్లాడుతూ మాగుంట సుబ్బరామిరెడ్డి కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు గత సంవత్సరంలో చూపిన మెరిట్ ఆధారంగా , విద్యార్థినీ, విద్యార్థులకు చదువులో ప్రోత్సాహంలో భాగంగా ప్రథమ, ద్వితీయ , తృతీయ స్థానాల్లో నిలిచిన ఇద్దరు విద్యార్థినిలకు కె.జోష్నా, ఎం.దీప్తికి ద్వితీయ, తృతీయస్థానాలు వచ్చాయన్నారు. వారికి ఎస్సీ మల్లికార్జున్, ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికేట్స్ అందజేయడం జరిగిందన్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డి సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-కనిగిరి
మాగుంట సుబ్బరామిరెడ్డి సేవలు ఎనలేనివని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలియజేశారు. ఎంపి మాగుంట సుబ్బరామిరెడ్డి 26వ వర్థంతిని పురష్కరించుకొని కొత్తూరు వద్దగల సుబ్బరామిరెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన తోపాటు వైసీపీ నాయకులు నివాళులర్పించారు. కనిగిరి ప్రాంతంలో నీటి సమస్య,విద్యాసమస్యల పరిష్కారానికి మాగుంట సుబ్బరామిరెడ్డి సొంత నిధులు ఖర్చుచేసి సేవలు అందించారని కొనియాడారు.

శింగరాయకొండ ...

సంతనూతలపాడు రూరల్ : ఒంగోలు పార్లమెంట్ మాజీ ఎంపీ దివంగత మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల మరియు బస్ స్టాండ్ సెంటర్‌లోని మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయ, వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సంత నూతలపాడు ,చీమకుర్తిలోని ఎంఎస్ఆర్ కళాశాలల ప్రిన్సిపల్స్ రమణారెడ్డి శివారెడ్డి, సర్పంచ్ దర్శి నాగమణి, ఎఎంసి వైస్ చైర్మన్ పాండు రంగారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దర్శి : ఒంగోలు మాజీ ఎంపీ దివంగత మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వైసిపి నాయకులు వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గోళ్లపాటి సుధారాణి అచ్చయ్య, వైస్ ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, కొరివి చినకోటయ్య, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, వైద్యులు శివకుమార్, జాన్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి -శింగరాయకొండ : ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెరల్ డిస్టర్రీ ఫ్యాక్టరీ వద్ద మాగుంట విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అదేవిధంగా బాలాజీ నగర్ వద్ద ఉన్న మాగుంట విగ్రహానికి వైసిపి కొండపి నియోజక వర్గ వరికూటి అశోక్ బాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. లియాకత్ , ఎస్‌కె. సలీం బాషా, ఎస్‌డి. సర్దార్ , ఎస్‌కె. పటేల్ పాల్గొన్నారు.

కనిగిరిలో సుబ్బరామిరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చైర్మన్

మాట్లాడుతున్న డిపిఒ

కార్యదర్శిపై డిపిఒ ఆగ్రహం

ప్రజాశక్తి- కొత్తపట్నం
మండల పరిధిలోని మడనూరు గ్రామంలోనున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని డిపిఒ నారాయణరెడ్డి తెలిపారు. వర్మి కంపోస్టు తయారు చేయకపోవడం పట్ల పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం యొక్క నిర్వహణ పై దష్టిపెట్టాలని సర్పంచి మరియు పంచాయతీ కార్యదర్శులకు చూచించారు. అనంతరం వజ్జి రెడ్డిపాలెంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, మడనూరు సర్పంచి కోటేశ్వరరావు, ఉప సర్పంచి కోడూరు వెంకట్రావు, వార్డు మెంబర్ బి. గోవిందు, మడనూరు పంచాయతీ కార్యదర్శి లతీఫ్, పంచాయతీ కార్యదర్శి వంశీకష్ణ తదితరులు పాల్గొన్నారు

వికలాంగుల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పిసిపల్లి
శ్రీసాయికష్ణ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్యర్యంలో మండల స్థాయిలో వికలాంగుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దోసపాటి నరసయ్య వికలాంగుల సమస్యల గురించి చర్చించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కాకర్ల ప్రసాదు, ఉపాధ్యక్షుడిగా ఆరికట్ల వెంకట వీర బ్రహ్మచారి, కోశాధికారిగా రాగిపాటి హజరత్, కార్యదర్శిగా ఎర్రగుంట్ల రాజు, ఉపకార్యదర్శిగా బత్తుల బ్రహ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా చెరుకూరి నరసింహారావు, నేలపాటి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రెడ్డి.సంధ్య, కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ ఖాజా, హనుమంతునిపాడు మండల అధ్యక్షుడు కత్తి ఏబు, మద్దిశెట్టి భారతి, షేక్ నాగూర్‌బి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కనిగిరి
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్న శివ కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితం కాగా కనిగిరికి చెందిన పలుకూరి భాస్కర్, చిన్నారులు వైభవ్, మనస్వి, జ్ఞానస్వి, భవిష్యలు మానవతా దృక్పదంతో కుటుంబ ఖర్చుల కోసం రూ 5వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఆపదలో ఉన్న శివ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.

ఆక్రమ లేఅవుట్లు తొలగించాలి

ప్రజాశక్తి-దరిశి
ప్రభుత్వభూములలో ఆక్రమణ లేఅవుట్లు తొలగించాలని దరిశి తహశీల్దారు కార్యాలయం వద్ద విలేకర్లు నిరసన తెలిపారు. గురువారం తహశీల్దారు కార్యాలయం వద్ద జర్నలిస్టులు నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కెవి పిచ్చయ్య మాట్లాదుతూ ప్రభుత్వ భూములలో ఆక్రమణలు పెరిగాయని అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఆక్రమణలను తొలిగిస్తామన్నారు. అనంతరం ఆయన చదును చేస్తున్న ఆక్రమణలు పరిశీలించి, వాటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఇకార్యక్రమంలో విలేకర్లు పాల్గొన్నారు.

టేబుల్ ఫ్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి-దరిశి
తాళ్ళూరులో తేజ వయోవృద్ధ ఆశ్రయంలో వృద్ధులకు తాళ్లూరు జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా టేబుల్ ఫ్యాన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి: సిఐటియు

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు
కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి తహశీల్దారు జయలక్ష్మికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న రూ.1, 290 కోట్లనిధులను వెంటనే వెల్పేర్ బోర్డుకు జమచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లయిమ్స్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికుల గుర్తింపు కార్డులను చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.రామారావు మాట్లాడుతూ భవణనిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తే రానున్నకాలంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్యాంసన్ బ్రహ్మయ్య, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్నసిఐటియు నాయకులు

మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి

3న వికలాంగులకు బస్సు పాస్‌లు

ప్రజాశక్తి-మార్కాపురం
అన్ని రకాల దివ్యాంగుల సంఘాల సమన్వయంతో వైఎస్ఆర్‌సిపి దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను మార్కాపురం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల మూడో తేదీన ఉదయం 8:30 గంటలకు ప్రారంభిస్తున్నారు. అర్హులైన దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుతో పాటు రైలు పాస్ కూడా జారీ చేస్తున్నట్లు దివ్యాంగుల సంఘం నాయకులు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ప్రతి ఒక్కరూ రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని దివ్యాంగుల సంఘం నాయకులు తెలిపారు. ఈ అవకాశాన్ని మార్కాపురం నియోజకవర్గంలోని దివ్యాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని డి.గోపాల్‌రెడ్డి, లుంజల శేఖర్, తోఫిక్, హరి, రహమాన్, రసూల్, రామానుజులరెడ్డి, రామయ్య, సురేంద్ర కుమార్‌లు కోరారు. వివరాల కోసం 9247235792 సెల్ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

మట్టిరోడ్డు కాదు.. సిమెంట్ రోడ్డే...

రహదారిపై మురుగునీరు
రాకపోకలకు అవస్థలు
పట్టించుకోని అధికారులు
అవస్థలు పడుతున్న ప్రజలు

మురుగునీరుతో నిండిపోయిన సిమెంటురోడ్డు

ప్రజాశక్తి-పిసిపల్లి
మండల పరిధిలోని కమ్మవారిపల్లిలో మూడు రోడ్లు కలిసే ప్రధాన కూడలి వద్ద రహదారి బురద మయంగా మారింది. దీంతో ప్రజలు బురదలోనే నడవాల్సి వస్తుంది. తలకొండపాడు వైపు నుంచి పిసిపల్లికి వచ్చే సుమారు 10 గ్రామాల ప్రజలు బురదలో రాకపోకలు సాగించాల్సి వస్తుంది. బురదలో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు సైతం అవస్థలు పడుతున్నారు. గ్రామంతా సిమెంటు రోడ్లు నిర్మించారు. అయితే సైడు కాలువలు ఏర్పాటు చేయక పోవడంతో నీంతా రోడ్లుపైనే నీరు నిలబడుతోంది. మురుగునీటి కారణంగా దోమలు వ్యాప్తి చెందటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారిపై తలకొండపాడు, ముద్దపాడు, మర్రికుంటపల్లి గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం వర్షకాలం కావడంతో మురుగునీటి కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సైడు కాలువలు నిర్మించి, రాకపోకలకు అవస్థలకు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

4న విశ్వబ్రాహ్మణుల సమావేశం

ప్రజాశక్తి-పిసిపల్లి
స్థానిక బ్రహ్మంగారి దేవాలయ ఆవరణంలో ఈ నెల 4న విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల కన్వీనర్ మారేళ్ళ సుందరాచారి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసచారి, జిల్లా నాయకులు ఫణిదపు సుధాకర్, నిమ్మకూరు మాలాద్రి పాల్గొంటారన్నారు. మండల పరిధిలోని విశ్వబ్రహ్మణులందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

లేఅవుట్లు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టరు అభిషేక్ కిషోర్

త్వరగా ఇళ్లు నిర్మించండి : జేసీ

ప్రజాశక్తి-దరిశి
దరిశి నగరపంచాయితీ ఎం.ఐ.టి. లే అవుట్లను జాయింట్ కలెక్టరు అభిషేక్ కిషోర్ పరిశీలించారు. ఇల్లులు కట్టుకునే వారికి త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రావణ్‌కుమార్, కమీషనరు మంజునాథ్‌గౌడ్, సర్వేయర్ కోటంరాజులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌ను అవగాహనతో అధిగమించాలి

జూనియర్ సివిల్ జడ్జి ఎస్ భార్గవి

ప్రజాశక్తి-పొదిలి

ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని దానిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్ భార్గవి అన్నారు. గురువారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మూడు ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రాండ్ టిఐ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్ భార్గవి పాల్గొని మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను అంటరానివారిగా చూడటం నేరమన్నారు. ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల వైద్యులు చక్రవర్తి, న్యాయవాదులు ఎంవి రమణకిషోర్, బి వెంకటేశ్వర్లు, జి అనిల్ బాబు, సిఎచ్ ప్రవీణ్ కుమార్‌కిషోర్ బాబు, అధ్యాపకులు, వైద్యసిబ్బంది నారు శ్రీనివాస రెడ్డి గ్రాండ్ సంస్థ నిర్వాహకులు బివిఎన్‌కె ప్రసాద్, టి కోటేశ్వరరావు, కోర్టు, ఆరోగ్య సిబ్బంది, గ్రాండ్ టి.ఐ ప్రాజెక్టు డైరెక్టర్, పొదిలి మరియు పొదిలి ఐ.సి టి.సి కౌన్సిలర్ సి.హెచ్.హనుమంతరావు విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కాపురం : 'హ్యాండ్స్ అప్ కంపాషన్ ఐటి సంస్థ' ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కాపురం పట్టంలోని కంభం బస్టాండు నుంచి దోర్నాల బస్టాండ్ వరకు కళాశాలలు, పాఠశాలల్లోని విద్యార్థినీ, విద్యార్థులతో హెచ్.ఐ.వి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ గురువారం నాడు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ అప్ కంపాషన్ టిఐ ప్రాజెక్ట్ మేనేజర్ పి.రమేష్‌బాబు, బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, సిబ్బంది, ఐసిటిసి అరుణ, రాజు, యస్.టి.డి

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి భార్గవి

డి.వెంకట్, వి.హెచ్.ఎస్ నరేష్ టిబి డిపార్ట్‌మెంటు నుంచి కేశవ, రవి, వందనం తదితరులు పాల్గొనడం జరిగింది. స్థానిక శ్రీసాయి బాలాజీ పాఠశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులతో ఎయిడ్స్ నివారణ చిహ్నాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.ప్రకాశరావు, ప్రిన్సిపల్ సయ్యద్ మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు పాల్గొని ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్రతినబూనారు. **గిద్దలూరు రూరల్ :** మండలంలోని కష్ణంశెట్టిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ షేక్ నాయబ్‌రసూల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ , ఆశాలు, ఏఎన్‌ఎంలు, పాల్గొన్నారు. **దొనకొండ :** మండలంలోని పెదన్నపాలెం గ్రామంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ ఏఎన్‌ఎం క్రిష్ణకుమారి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి మిండాల నాగమ్మ, కార్యదర్శి పి.వై.బాబు మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని, అందరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని సూచిం చారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతిదేవీ, హెచ్‌ఎం కటారి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కనిగిరి: ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కనిగిరి ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ కలాం తెలియజేశారు.అనంతరం స్నేహ హస్తం చారిటిబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సుధీర్‌బాబు పౌష్టి కాహారాన్ని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఐటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు,స్నేహహస్తం సభ్యులు వెంకటేశ్వర్లు, బేబిరాజ్, వైద్యసిబ్బంది మల్లికార్జునరెడ్డి, పాల్గొన్నారు.
ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సంను పురష్కరించుకొని కనిగిరి పట్టణంలో గుడ్‌హెల్ప్ ,వైద్యశాఖ, ఐటిసి, మండల న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరెండెంట్ అబ్దుల్ కలాం,గుడ్‌హెల్ప్ డైరెక్టర్ మంద్రు రమేష్‌బాబుపాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంధర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు, హెడ్ నర్సులు, టిబి సిబ్బంది, ల్యాబ్ సిబ్బంది, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు. **శింగరాయకొండ:** ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా రక్షణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివశంకరరావు అధ్యక్షత ప్రభుత్వ కళాశాల, పిఎన్‌సిఎ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్ఐ ఫిరోజ్ పాతిమా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ శివ శంకర రావు మాట్లాడుతూ యువత ఎయిడ్స్ పట్ల అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, పిఎన్‌సిఎ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, ఐటిసి కౌన్సిలర్ ప్రసాద్ , మనోహర్ , రజిత , నాగమణి, వెంకటరావు, హైమావతి, రామకోటయ్య, సుభాషిణి పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బుర్ల వెంకటనారాయణ అకాల మృతిచెందాడు. వెంకట నారాయణ కోవిడ్ అనంతరం వివిధ సమస్యలతో బాధపడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెంకట నారాయణకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు హరేరామ్ మాట్లాడుతూ వెంకటనారాయణ తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మెలిసి వుండే వారని తెలిపారు. విద్యార్థుల విద్యాభివద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. పాఠశాల అభివద్ధిలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. బిసి ఉద్యోగుల సంఘం నాయకుడు అర్రిబోయిన రాంబాబు, యుటిఎఫ్ జిల్లా సహా అధ్యక్షుడు జె.కేశవరాజు మాట్లాడుతూ వెంకట నారాయణ రాష్ట్ర స్థాయిలోమ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకొని ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనంతరం వెంకట నారాయణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ జోహార్లు పలుకుతూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, రాఘవరావు, సుబ్బారావు, జమహీర్, విజయలక్ష్మి, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, సిఆర్‌పి ప్రమీల, పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రిన్సిపల్ రాజేంద్రకుమార్‌కు నివాళి

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న డాక్టర్ టిఎస్.రాజేంద్ర కుమార్ అనారోగ్యంతో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో చనిపోయారు. కళాశాలలో ఆయన సంతాప సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిటీ మెంబర్, విశ్రాంత పశు వైద్యుడు డాక్టర్ తంగిరాల రామిరెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర కుమార్ సౌమ్యులని తెలిపారు. అంకితభావంతో పనిచేసిన ప్రిన్సిపల్‌గా అభివర్ణిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ షేక్ షావలి, కళాశాల అధ్యాపకులు ఏనుగుల రవికుమార్, చిట్యాల రమణారెడ్డి, రోహిణి, వి.హార్లీ జయరాజ్, కష్ణారెడ్డి, నరసింహ రాజు, బొటుకు ఎల్లారావు, రాజేష్, రాజేశ్వరి, నాగలక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, పెద్ద దోర్నాల కళాశాల టైపిస్ట్ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న వరికూటి

ప్రతి సమస్య పరిష్కారమే లక్ష్యం : వరికూటి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీలో ప్రతి సమస్యను పరిష్కరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. శింగరాయకొండ -4 సచివాలయ పరిధిలోని రాములమ్మ కాలనీ, బాలాజీ నగర్‌లో గడప గపడకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీటి సమస్యను అశోక్‌బాబు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కట్టా శోభారాణి ,కోఆప్షన్ మెంబర్ ఎస్‌డి.సర్దార్ , తహశీల్దారు ఉష , వైసిపి నాయకులు చింతపల్లి హరిబాబు, షేక్ లియా ఖాత్ ,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, పాస్టర్ మీడసల అశోక్ ,ఎస్‌కె. కరీం, సవలం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

' ఇదేం కర్మ ' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ టిడిపి నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి శివన్నారాయణ పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : మండల పరిధిలోని పెద్ద మంతనాల గూడెంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి వీరారెడ్డి, భట్టు సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఈతర మల్లయ్య, మాబు, శేషాద్రి, బాషా, శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై ప్రభుత్వ నిర్బంధం తగదు

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై నిర్బంధం తగదని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిల్లి రమణారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక పొదిలి ప్రాంతీయ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో యుటిఎఫ్ నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేసిన ప్రభుత్వ తీరును ఖండించారు. ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా రావాల్సిన బకాయిలు అడిగితే నోటీసులుఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్న తీరు తగదన్నారు. కుటుంబ సంక్షేమ డైరెక్టర్ చవలం వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి బుజ్జిబాబుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన జాగరణ దీక్ష కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, కొనకనమిట్ల అధ్యక్షుడు బొజ్జా కపారావు, మర్రిపూడి ప్రధాన కార్యదర్శి చాతల కోటేశ్వర రావు,

కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

సీనియర్ సభ్యులు ఎస్‌కె జిలానీ భాష, సింగంపల్లి సుబ్బారావు, భీంపాటి శ్రీనివాసరెడ్డి, పోలు శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము సత్యనారాయణరెడ్డి, కాసు తిరుపతి రెడ్డి , దేవిరెడ్డి నారాయణరెడ్డి, జెవివి పొదిలి డివిజన్ ప్రధాన కార్యదర్శి బి దేవప్రసాద్ పొదిలి డివిజన్ యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు

భూములను పరిశీలించిన నేవీ బృందం

ప్రజాశక్తి - దొనకొండ

నేవీ కమాండర్ రవిశంకర్ నేతృత్వంలో ఐదుగురి సభ్యుల కూడిన బృందం దొనకొండలో గురువారం పర్యటించారు. మల్లంపేట, మంగినపూడి, కొచ్చెర్లకోట ప్రాంతాల్లో నేవీ కమ్యూనికేషన్ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు 2,700 ఎకరాల భూములు పరిశీలించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ ప్రాథమిక పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతులిస్తే వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ప్రాంత పరిస్థితుల గురించి జేసీ అభిషిక్త్ కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. నేవీకి కేటాయించిన భూముల సర్వే గతంలో పూర్తయిందని, ఉన్నతాధికారులు ఆమోదిస్తే భూములు అప్పగిస్తామని జేసీ తెలిపారు. ఈ

మ్యాపుల ద్వారా భూములను గుర్తిస్తున్న నేవీ బృందం

కార్యక్రమంలో తహశీల్దారు కాలే వెంకటేశ్వరరావు, ఆర్ఐ నాగార్జునరెడ్డి, సర్వేయర్లు దర్బార్‌వలి, వెంకట్రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : డిఎల్‌డిఒ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని మార్కాపురం డిఎల్‌డిఒ సాయికుమార్ తెలిపారు. యర్రగొండపాలెంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో విధి విధానాలపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రంగసుబ్బా రాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్‌పి నాగరాజు

పోలీస్ స్టేషన్‌లో పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు పోలీస్ స్టేషన్‌ను ఒంగోలు డిఎస్‌పి నాగరాజు గురువారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీసు స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులు పరిశీలిం చారు. అనంతరం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ శ్రీరామ్ తెలిపారు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కస్టడీలో నయీమ్ అనుచరుడు

- చక్కర్లు కొడుతున్న తెలంగాణ బిజెపి నాయకులు
- వైఎస్.షర్మిల అనుచరులు

తెలంగాణా బిజెపి నాయకుల కారు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పోలీసుల కస్టడీలో ఉన్న గ్యాంగ్ స్టార్ నయీమ్ అనుచరుడు ముద్దనూరి శేషయ్య అలియాస్ శేషన్న, అలియాస్ పెద్దన్న కోసం తెలంగాణ బిజెపి నాయకులు, వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల అనుచరులు ఇక్కడి వచ్చారు. 2005లో శింగరాయకొండలో జరిగిన కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగి మన్నం ప్రసాద్ హత్య కేసులో నయీమ్ అనుచరుడు శేషయ్యను రోజుల క్రితం శింగరాయకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో నిందితుడిని విచారిస్తున్నారు. గతంలో ఉమ్మడి రాజధానిగా హైదరాబాదు ఉండటంతో అక్కడ నయీమ్ హవా సాగేది. ఆయన సహకారంతో శేషయ్య మన్నం ప్రసాదును హత్య చేశాడు. సుమారు 18 సంవత్సరాలు తర్వాత ఈ కేసు వెలుగులోకొచ్చింది. ప్రసాద్ కుటుంబ సభ్యులు కేసు విషయం తేల్చుమని కోరుతున్న నేపథ్యంలో నయీమ్ మరణం తర్వాత శేషయ్య ఈ హత్యలు తానే చేశానని హైదరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. హైదరాబాదు తో పాటు తెలంగాణా రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్లో కొన్ని నేరాలు చేశానని శేషయ్య ఒప్పుకున్నారు. ప్రసాద్ హత్య కేసు పెండింగ్ ఉండడంతో శింగరాయకొండ పోలీసులు శేషయ్యను తమకస్టడీకి తీసుకొని విచారిస్తున్నారు. అయితే తెలంగాణా నుంచి బిజెపి నాయకులు రంగంలోకి దిగారు. కార్లలో వచ్చి శింగరాయకొండలో మకం పెట్టారు. శేషయ్యకు బిజెపి నాయకులు, వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శేషయ్యను హైదరాబాదులోని ఎదో ఒక ఎస్‌సి నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలన్న ఉద్దేశంతో ఈ కేసులను పూర్తి చేసుకొని రావాలని బిజెపి నాయకులు, వైఎస్. షర్మిల అనుచరులు చెప్పారు. దీంతో రెండు రాష్ట్రాల్లో తనపై ఉన్న కేసుల నుంచి బయట పడేందుకు శేషయ్య ప్రయత్నిస్తున్నాడు. శింగరాయకొండకు బిజెపి, వైఎస్. షర్మిల అనుచరులు రావడం పెద్ద చర్చగా మారింది. శేషయ్య వందల కోట్లకు పడలెత్తడంతో ఆయన్ని హైదరాబాదులోని ఓ ఎస్‌సి నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలా ఆలోచనలో ఉన్నారు. శేషయ్యకు శుక్రవారంతో పోలీస్ కస్టడీ ముగిసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

సచివాలయంలో కమిషనర్ పరిశీలన

ఒంగోలు సబర్బన్ : వివిధ పనుల కోసం సచివాలయాలకు వచ్చేవారి పట్ల సిబ్బంది గౌరవంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. అన్నవరప్పాడు సచివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయానికి పనుల కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడారు. యూజర్ ఛార్జీల వసూలు గురించి, పారిశుధ్య పనుల నిర్వహణ గురించి సిబ్బందితో చర్చించారు. అనంతరం లబ్ధిదారులకు సామాజిక ఫించన్లు అందజేశారు. ప్రభుత్వం ద్వారా జరుపుతున్న వివిధ సర్వేల పురోగతిని అడిగితెలుసుకున్నారు. కమిషనర్ వెంట స్థానిక కార్పొరేటర్ చింతపల్లి గోపిచంద్ ఉన్నారు.

సుబ్బరామన్న సేవలు అజరామరం

- వర్ధంతి సభలో పేర్కొన్న వక్తలు
- నివాళుల ర్పించిన
- ప్రజాప్రతినిధులు, అధికారులు

మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ మాజీ సభ్యులు దివంగత మాగుంట సుబ్బరామరెడ్డి జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు అజరామరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మాగుంట సుబ్బరామరెడ్డి 27వ వర్ధంతి గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత రాంనగర్ 2వ లైన్‌లోని ఎంపీ మాగుంట కార్యాలయంలో మాగుంట సుబ్బరామరెడ్డి చిత్రపటానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన తనయుడు మాగుంట రాఘవ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా నగరంలోని మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహాలకు, ప్రధాన కూడళ్లల్లో మాగుంట అభిమానులు ఏర్పాటు చేసిన మాగుంట సుబ్బరామన్న చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో సంస్మరణ సభ, అన్నదానం నిర్వహించారు. సంస్మరణ సభకు తాతా ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఒంగోలు నగర ప్రజల దాహార్తిని తీర్చి, విద్యా సంస్థలను స్థాపించి విద్యా దానం చేసిన మాగుంట సుబ్బరామరెడ్డి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కుందుర్రు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామన్న చేసిన సేవలు జిల్లా ప్రజలు మరువలేరన్నారు. కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామరెడ్డి జిల్లాకు చేసిన సేవలు ప్రజలు ఎవరూ మరచిపోరన్నారు. రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామరెడ్డి జిల్లా అభివృద్ధికి చేసిన సేవలను ప్రస్తుతం మాగుంట కుటుంబం కొనసాగిస్తుందన్నారు. మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర నాయకులు శిద్దా రాఘవరావు మాట్లాడుతూ మాగుంట సుబ్బరామరెడ్డి మంచినీటి దాతగా, విద్యా దాతగా కీర్తించబడ్డారని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే కుమారుడు, యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామ రెడ్డి వర్ధంతి వేడుకలలో ప్రజలు మమేకం కావటం ఆనందంగా ఉందన్నారు.

నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మద్య విమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ మాదాసి వెంకయ్య, ఎస్‌పి మలిక గర్గ్ , మాజీ ఎమ్మెల్యేలు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, పోతుల రామారావు, కసుకుర్తి ఆదెన్న, ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, వైసిపి అధికార ప్రతినిధి బత్తుల బ్రహ్మానంద రెడ్డి, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కె.కనకారావు, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య, వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, ఎఎస్‌పి అశోక్ బాబు, ఎఎస్‌పి నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్‌పి యు.నాగరాజు, డిఆర్‌ఒ బిసిహెచ్ ఒబులేసు, డిఆర్‌డిఎ పీడీ బాబూరావు, ఒంగోలు ఎంపి మాగుంట తనయుడు మాగుంట రాఘవ రెడ్డి, అయినాబత్తిని ఘనశ్యాం, బెల్లం సత్యనారాయణ, పమ్మి భద్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కవిసమ్మేళనం

ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. సంఘం అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కవి సమ్మేళనంలో మానవత్వం పరిమళించే కవితలను కవులు వినిపించారు.కవి సమ్మేళనంలో ప్రముఖ కవులు వడలి రాధాకష్ణ, బీనీడి కష్ణయ్య, షేక్ మహబూబ్ జాన్, అన్న విజయకుమారి, టి. అరుణ, కేవీ రమణారెడ్డి, కేవస్వి ప్రసాద్, రమణ, రఫీ, పిన్ని వెంకటేశ్వర్లు, పాలూరి శివప్రసాద్, శేషయ్య, సయ్యద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు. అనంతరం మాగుంట విద్యా సంస్థలలో ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు బంగారు పతకాలు, సర్టిఫికెట్లను బహూకరించారు.

వ్యవసాయ మోటార్లకు మీటర్ల ఏర్పాటు ఆపాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ మోటార్లకు మీటర్ల ఏర్పాటును ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు ఏమాత్రం సమంజనం కాదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం చెబుతున్న సాకులన్ని రైతులను తప్పుదోవ పట్టించడాని కేనని తెలిపారు. ఉచిత విద్యుత్ నుంచి క్రమంగా తప్పుకోవటానికి ప్రభుత్వం ఈ పని చేస్తుందన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆలోచనకు ఇది పూర్తిగా విరుద్ధమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చే వివిధ సవరణ బిల్లుల్లో భాగంగానే వ్యవసాయానికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయాన్ని దెబ్బతీసేందుకు విద్యుత్ మోటార్లు పెట్టడాన్ని రైతాంగం వ్యతిరేకించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి పమిడి వెంకకటరావు మాట్లాడుతూ జిల్లాలో మిర్చి పంటకు తెగుళ్ళు సోకి దెబ్బతింటుం దన్నారు.ఉద్యాన శాఖ అధికారులు రైతుల పంటను కాపాడుకోవటానికి సహకరించాలన్నారు.గాలి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్‌కె. మాబు, పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేవ్వర్లు, సహాయ కార్యదర్శులు పంటా ఏడుకొండలు, జుజ్జూరు జయంతి బాబు, వీరంరెడ్డి నాగిరెడ్డి, డి.తిరుపతి రెడ్డి, ఎస్‌కె.ఖాసిం, కొల్లూరి వెంకటేశ్వర్లు, కనపర్తి సుబ్బారావు, ముప్పరాజు బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

హెచ్ఐవి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎయిడ్స్, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఎంపీ మాగుంట జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుంచి నెల్లూరు బస్టాండ్, భాగ్యనగర్, మినీ స్టేడియం మీదుగా జిల్లా పరిషత్ సమావేశ మందిరం వరకు సాగింది. ఈ ర్యాలీలో 3000 మంది విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ హెచ్.ఐ.వి / ఎయిడ్స్ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలలో ఒకటని, నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వ్యాధి నివారణకు జాతీయ స్థాయిలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ విభాగం, రాష్ట్ర స్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా స్థాయిలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగాలు పని చేస్తున్నాయన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సాధారణంగా 15 నుండి 49 సవంత్సరాలు వయస్సు కలిగినవారు హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాధి కి గురవుతున్నారన్నారు. యువకులు హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాధికి గురి కావటంతో కుటుంబం, సమాజం, దేశంపై ప్రభావం చూపుతుందన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాం బాబు మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో ప్రజలకు అవగాహన కల్పించుటలో కమ్యూనిటీ బేస్ట్ ఆర్గనైజేషన్స్, స్వచంద సంస్థలు, వివిధ శాఖల మధ్య సమన్వయం ముఖ్యమన్నారు. ప్రజలందరికీ న్యాయ పరమైన ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్, సిహెచ్. త్రివేణి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట